ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీస్ కానిస్టేబుల్ను ట్రాక్టరుతో సహా చెరువులో తోసేసిన డ్రైవర్ | 1

నారద వర్తమాన సమాచారం

ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీస్ కానిస్టేబుల్ను ట్రాక్టరుతో సహా చెరువులో తోసేసిన డ్రైవర్

రాజన్న సిరిసిల్ల

ముస్తాబాద్ మండలం నామాపూర్ వద్ద అర్ధరాత్రి ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు.

ఒక్కో ట్రాక్టర్ ఫై ఒక్కో కానిస్టేబుల్ కూర్చొని స్టేషన్ తీసుకొస్తున్న పోలీసులు.

ఓ ట్రాక్టర్ ఫై డ్రైవర్తో పాటు కూర్చున్న సత్యనారాయణ అనే కానిస్టేబుల్.. డ్రైవర్కి సత్యనారాయణకి మార్గమధ్యంలో వాగ్వాదం జరిగింది.. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ కోపంతో కానిస్టేబుల్తో సహ ట్రాక్టర్ను చెరువులోకి తోసేసి పక్కకి దూకిన డ్రైవర్.

ఈ ఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయట పడగా.. కానిస్టేబుల్ సత్యనారాయణకు మాత్రం తీవ్ర గాయాలయ్యాయి.